సాక్షి
రంగారెడ్డి
బుధవారం ၊ 6 ၊ మార్చి ၊ 2024



పైలెట్ ప్రాజెక్టుకు తాళం!

డ్వాక్రా సంఘాల్లోని మహిళా రైతుల ఆర్థిక ప్రగతే లక్ష్యంగా ప్రారంభమైన రైతు కూరగాయల ఉత్పత్తి కేంద్రం మూతపడింది. 8లో▸



వీగిన అవిశ్వాసం

ఊహించినట్లుగానే తుర్కయంజాల్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ హరితపై ప్రవేశ పెట్టిన అవిశ్వాసం వీగిపోయింది. 8లో▸



అప్రమత్తత అవసరం

డిజిటల్ లావాదేవీల విషయంలో జాగ్రత్తలు పాటించాలని ఆర్‌బీఐ హైదరాబాద్ చీఫ్ జీఎం అనుజ్ రంజన్ సూచించారు. 8లో▸

న్యూస్‌రీల్

ప్రజలకు సమస్యలు రాకుండా చూడాలి



పంచాయతీ కార్యాలయంలో రికార్డును పరిశీలిస్తున్న డీపీవో సురేష్‌మోహన్

మొయినాబాద్‌రూరల్: ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూడాలని, ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌మోహన్ అన్నారు. మండల పరిధిలోని హిమాయత్‌నగర్ గ్రామాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. గ్రామంలో పారిశుద్ధ్యం, డంపింగ్ యార్డును పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో ఇంటి పన్ను వసూళ్లపై ఆరా తీశారు. పంచాయతీ నిర్వహణపై ఎంపీవో వెంకటేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణిని అడిగి తెలుసుకున్నారు.

ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్‌గా బల్‌దేవ్ రెడ్డి



నియామక పత్రం అందుకుంటున్న బల్‌దేవ్ రెడ్డి

తుర్కయంజాల్: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్‌గా మున్సిపాలిటీ పరిధిలోని కొహెడకు చెందిన కందాల బల్‌దేవ్ రెడ్డిని నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర చైర్మన్ డా. శ్రీనివాస్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బల్‌దేవ్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమకారుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తామని, అమరవీరుల ఆశయాలను సాధిస్తామని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగె విష్ణువర్ధన్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కారింగుల నరేందర్ గౌడ్, జిల్లా చైర్మన్ కొంతం యాదిరెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

అసైన్డ్ భూములకు హక్కులు కల్పించాలని వినతి

ఇబ్రహీంపట్నం రూరల్: రాష్ట్రంలో అన్ని వర్గాల అసైన్డ్ రైతులకు హక్కులు కల్పించాలని అసైన్డ్ భూముల సర్వ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కటికల శ్రీహరి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ శశాంకను కలిసి వినతిపత్రం అందజేశారు. 16 లక్షల కుటుంబాలకు సర్వహక్కులు కల్పించి ఆర్థిక, సామాజిక విముక్తి చేయాలన్నారు. రాష్ట్రంలో 24 లక్షల ఎకరాల అసైన్డ్ భూమి లావణిపట్టా, డీఫారమ్‌పట్టా, డీకేటీ పట్టా, ఎర్రగీత పట్టా, సీలింగ్, పోరంబోకు భూములున్నాయన్నారు. వీటన్నింటికీ హక్కులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నర్సింహ, యాదయ్య, తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మాసిటీ సీఐగా నర్సింహారావు



యాచారం: హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ సీఐగా నర్సింహారావు మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ నాగరాజు జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలే లక్ష్యంగా కృషి చేస్తానని నర్సింహారావు అన్నారు.

నేటి నుంచి కీసరగుట్టలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

కీసర: ప్రఖ్యాత శైవ క్షేత్రమైన కీసరగుట్టలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో నేటి నుంచి 11వ తేదీ వరకు ఆరు రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. టీటీడీ వేదపాఠశాల ఆచార్య పుల్లేటికుర్తి గణపతిశర్మ ప్రధాన సంధానకర్తగా వైదిక కార్యక్రమాలు కొనసాగుతాయి. ఉదయం 11 గంటలకు ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణ, హారతి, రాత్రి 7 గంటలకు మంత్రపుష్పం, రాత్రి 8 గంటలకు శ్రీస్వామివారిని కీసరగుట్ట నుంచి కీసర గ్రామానికి ఊరేగింపుగా తీసుకువస్తారు.

దిక్కులేని సర్‘వే’

సర్వేయర్ పోస్టులన్నీ ఖాళీ.. భర్తీ ఎప్పుడో మరి

- రెండుమూడు మండలాలకు ఒక్కరే..
- పెరుగుతున్న పనిభారం
- పేరుకుపోతున్న దరఖాస్తులు
- భూముల కొలతలకు తప్పని ఇక్కట్లు



చేవెళ్ల: భూముల ధరలు జిల్లాలో రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. అదేక్రమంలో భూ వివాదాలు ఎక్కువయ్యాయి. వివాదాల పరిష్కారానికి భూ సర్వేలే ఆధారం కాగా, సర్వేలు చేసేందుకు సరిపడా అధికారులు, సిబ్బంది కరువయ్యారు. సర్వేల కోసం చేసుకున్న దరఖాస్తులు ఏళ్ల తరబడి పెండింగ్‌లోనే ఉంటున్నాయి. వీటికి పరిష్కారం చూపించాల్సిన ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. జిల్లాలో 601 రెవెన్యూ గ్రామాల పరిధిలో 575 విలేజ్ మ్యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో 545 మ్యాప్‌లను పరిశీలించి ధరణిలో నమోదు చేయించారు. మొత్తం 1,67,550 సర్వే నంబర్లు, 1,12,858 టీపన్లు, 372 సేత్‌వార్లు అందుబాటులో ఉన్నాయి.

27 మండలాలకు 9 మందే..

జిల్లాలో ఉన్న 27 మండలాలకు మండలానికో సర్వేయర్ ఉండాలి. ప్రస్తుతం 9 మంది సర్వేయర్లు, 5 మంది డిప్యూటీ సర్వేయర్లు మాత్రమే ఉన్నారు. ఉన్నవారికి రెండు మండలాల బాధ్యతలను అప్పగించారు. ఇక జిల్లా సర్వే కార్యాలయంలో సిబ్బందితో కలిపి 30 పోస్టులు ఉండగా 18 మందే పని చేస్తున్నారు. 12 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సర్వే కోసం మండలాల నుంచి జిల్లా వరకు వచ్చిన దరఖాస్తులు పెండింగ్‌లో పడిపోతున్నాయి. ఒక సర్వే చేయాలంటే దానికి సంబంధించిన హద్దు బంధులన్నీ సక్రమంగా ఉండాలి. అలా ఉంటేనే ఒకరోజు ఒక సర్వే పూర్తవుతుంది. లేదంటే ఎక్కువ సమయం తీసుకునే అవకాశం ఉంటుంది. ఇలా ప్రతిరోజు వచ్చిన దరఖాస్తులను సర్వే చేసినా ఇంకా పెండింగ్‌లోనే ఉంటాయి. మండలానికి ఒక సర్వేయర్ ఉంటేనే వాటిని పూర్తిస్థాయిలో చేసేందుకు ఇబ్బందులు ఎదురవుతుండగా ఇప్పుడు రెండు మండలాలకు ఒక్కరే ఉండటంతో దరఖాస్తుల కుప్పలు పేరుకుపోతున్నాయి. సర్వేకు సంబంధించి చైన్‌మెన్‌లు, సర్వేయర్లు, సీనియర్ సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లు, ఇన్‌స్పెక్టర్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగులు ఉండాలి. రెవెన్యూశాఖలో మండల వ్యవస్థ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు కొత్తగా సర్వేయర్ల నియామకం చేపట్టలేదు.

87శాతం పెండింగ్‌లోనే..

జిల్లాలో అన్ని మండలాలకు సంబంధించి భూ సర్వేలకోసం వచ్చిన దరఖాస్తులు సుమారు 2వేల వరకు ఉన్నాయి. వీటిలో 13 శాతం మాత్రమే పరిష్కారానికి నోచుకోగా ఇంకా 87 శాతం పెండింగ్‌లోనే ఉన్నాయి. సర్వేయర్లకు కేవలం భూముల కొలతలేకాదు జాతీయ రహదారుల విస్తరణ సమయంలో భూసేకరణకు సంబంధించిన సర్వేలు, ఏదైనా భవనాలకు స్థలాల కేటాయింపు తదితర పనులు కేటాయిస్తారు. ఒకవైపు సర్వేయర్ల కొరతతో సతమతమవుతుండగా.. మరోవైపు అదనపు బాధ్యతలు, దరఖాస్తులు పెరిగిపోతుండడంతో సామాన్య రైతుల భూ సమస్యలు పరిష్కారం అయ్యేదెప్పటికో అర్థం కావడం లేదు. సాంకేతిక పరికరాలు కూడా లేకపోవటంతో పాత పరికరాలతోనే కొలతలు చేస్తుండటం కూడా జాప్యానికి కారణమవుతోంది. సర్వేయర్ల కొరతను పరిష్కరించాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు.

ప్రైవేటు వ్యక్తులతో..



భూములకు సంబంధించి హద్దులు నిర్ణయించేందుకు ప్రభుత్వ సర్వేకు దరఖాస్తు చేసుకుంటే నెలలు పడుతోంది. అప్పటి వరకు సమస్యలు పెరిగిపోతున్నాయి. చేసేది లేక చాలామంది ప్రైవేటు సర్వేయర్లను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వమే పూర్తిస్థాయిలో ఒకసారి భూ సర్వే చేపడితే ఎలాంటి సమస్యలు ఉండవు.

– గోపాల్‌రెడ్డి, రైతు, మల్కాపూర్

నా వంతు ఎప్పటికో..



సర్వే కోసం దరఖాస్తు చేసుకొని నెలల తరబడి అధికారుల చుట్టూ తిరుగుతున్నాం. అదిగో ఇదిగో అంటున్నారు కానీ సర్వే చేయడం లేదు. అడిగితే నీ కంటే ముందు దరఖాస్తు చేసుకున్న వారు ఉన్నారని.. వారివి పూర్తయిన తరువాత వస్తామని చెబుతున్నారు. నా వంతు ఎప్పటికీ వస్తుందో తెలియడం లేదు.

– నర్సింలు, రైతు, ఆలూరు



పెట్రోల్ పోసుకునేందుకు యత్నిస్తున్న కార్యకర్తను అడ్డుకుంటున్న నాయకులు

బీఆర్‌ఎస్ వాళ్లను చేర్చుకోవద్దు

- కాంగ్రెస్ కార్యకర్తల ఆందోళన
- పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానన్న ఓ కార్యకర్త
- రసాభాసగా చేరికల కార్యక్రమం

కొత్తూరు: బీఆర్‌ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దని మండలంలోని ఇన్ముల్‌నర్వ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. కొత్తూరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన చేరికల కార్యక్రమం రసాభాసగా మారింది. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి అంతా సిద్ధం చేసుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డితో పాటు పలువురు ముఖ్య నాయకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో ఇన్ముల్‌నర్వకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అడ్డుతగిలారు. మొదటి నుంచి పార్టీ కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలకే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తమ గ్రామం నుంచి బీఆర్‌ఎస్‌తో పాటు ఇతర పార్టీల నాయకులను ఎలా చేర్చుకుంటారని వాగ్వాదానికి దిగారు. ఒక దశలో సహనం కోల్పోయిన వారు తమపై అధికార మదంతో కేసులు పెట్టించి, ఇబ్బందులకు గురిచేసిన బీఆర్‌ఎస్ నాయకులను పార్టీలోకి ఎలా తీసుకుంటారని మండిపడుతూ కుర్చీలను విసిరేశారు. ఓ కార్యకర్త పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానని డబ్బా తీయడంతో వెంటనే పక్కన ఉన్న వారు లాక్కున్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి కలుగజేసుకుని వారిని సముదాయించారు. దీంతో తాత్కాలికంగా కార్యక్రమం వాయిదా పడింది. అనంతరం హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. సీనియర్ నాయకులకు చేరికలపై సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. మరోసారి స్థానిక నాయకులతో చర్చిస్తామని, వారి అభిప్రాయం మేరకే చేరికలు ఉంటాయని స్పష్టం చేశారు.

అక్రమాలను సహించేది లేదు

- ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రఘునందన్



రేషన్‌షాపును తనిఖీ చేస్తున్న డీటీ రఘునందన్

ఆమనగల్లు: రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు పాల్పడితే డీలర్లపై చర్యలు తీస్కవని జిల్లా పౌరసరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ మాచన రఘునందన్ హెచ్చరించారు. ఆమనగల్లు పట్టణంలోని పలు రేషన్‌షాపులను మంగళవారం రాష్ట్ర విజిలెన్స్ బృందం సభ్యులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్‌లో వ్యత్యాసం ఉండడంతో నంబర్ 1 రేషన్ షాపును సీజ్ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ.. రేషన్‌డీలర్లు అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. చౌక దుకాణాల నిర్వహణలో బాధ్యతారాహిత్యం, ఉదాసీనత పనికిరావన్నారు. కొందరు రేషన్‌డీలర్లు బియ్యాన్ని ప్రజలవద్ద కొని అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని.. వాటిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శశాంక

ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలి

ఇబ్రహీంపట్నం రూరల్: యువత ఓటరుగా నమోదు చేసుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ శశాంక సూచించారు. రాష్ట్ర ఎస్‌వీఈఈపీ కన్సల్టెంట్ భవానీ శంకర్ మంగళవారం జిల్లాను సందర్శించారు. ఈ మేరకు కలెక్టర్ చాంబర్‌లోకలెక్టర్ శశాంక,ఎస్‌వీఈఈపీ జిల్లా నోడల్ అధికారి, జిల్లా విద్యాధికారి,జిల్లా సంక్షేమాధికారి,మెప్మా ఎన్నికల సూపరింటెండెంట్‌తో సమావేశమయ్యారు. ఓటర్ల సంఖ్యను పెంచడంపై ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తక్కువ ఓటింగ్ నమోదైన పోలింగ్ కేంద్రాల వారీగా యువతను ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. లోక్‌సభకు జరగబోయే ఎన్నికల్లో ఓటర్ల సంఖ్యను పెంచేలా కార్యాచరణపై చర్చించామన్నారు. సమావేశంలో డీఆర్‌డీఓ శ్రీలత, జిల్లా విద్యాధికారి సుశీంధర్‌రావు, జిల్లా సంక్షేమాధికారి పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య సంరక్షణకు చర్యలు

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్‌రావు

షాద్‌నగర్: నిరుపేదల ఆరోగ్య సంరక్షణకు వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరావు తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మంగళవారం షాద్‌నగర్ పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో నిర్వహిస్తున్న శిబిరాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం మండల పరిధిలోని కిషన్‌నగర్ గ్రామ శివారులో ఇటుక బట్టీల వద్ద నివసిస్తున్న చిన్నారుల తల్లిదండ్రుల వద్దకు వెళ్లి పోలియో చుక్కలు వేశారో లేదో అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత చించోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ.. పేదలకు అండగా నిలిచి వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తోందని అన్నారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు ఐదేళ్లలోపు చిన్నారులకు విధిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. గ్రామాలు, తండాలు, గుడిసెల్లో నివాసం ఉంటూ ఇంకా పోలియో చుక్కలు వేయించుకోని వారిని గుర్తించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆస్పత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి, జిల్లా మాస్ మీడియా అధికారి నరహరి, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, ఇతర సిబ్బంది ఉన్నారు.



పిల్లలకు పోలియో చుక్కలు వేయించారా అని ఆరా తీస్తున్న జిల్లా వైద్యాధికారి

సమాజాభివృద్ధిలో టెక్నాలజీ పాత్ర కీలకం

కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ రమణ



మాట్లాడుతున్న ప్రొఫెసర్ రమణ

ఇబ్రహీంపట్నం రూరల్: సమాజాభివృద్ధికి తోడ్పడే నూతన ఆవిష్కరణలు రావాలని కాకయతీ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎస్. రమణ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్యార్థుల కన్వెన్షన్ మంగళవారం ఇబ్రహీంపట్నంలోని వీకే కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. ముందుగా ఎస్‌ఎఫ్‌ఐ జెండాను రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.శంకర్ ఆవిష్కరించారు. అనంతరం ప్రొఫెసర్ రమణ మాట్లాడుతూ.. సమాజాభివృద్ధిలో టెక్నాలజీ పాత్ర కీలకంగా మారిందన్నారు. పెట్టుబడిదారులు టెక్నాలజీని విస్తృతంగా వినియోగించుకొని లాభాలు గడిస్తున్నారని తెలిపారు. మానవ జీవితాలను సాంకేతిక పరిజ్ఞానం మరింత సరళతరం చేసిందన్నారు. సెల్‌ఫోన్ నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకు టెక్నాలజీ పురోగతేనని గుర్తు చేశారు. టెక్నాలజీ అందించిన ఫలాలు అనేకం ఉన్నాయన్నారు. కొన్ని దుష్పరిణామాలు కూడా సంభవిస్తాయని.. వీటిని కట్టడి చేయాల్సిన బాధ్యత మనదేనన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా సాంకేతిక విద్యారంగ అభివృద్ధికి ఈ కన్వెన్షన్ వేదిక కాబోతోందని తెలిపారు. ప్రతి జిల్లాలో ఇంజనీరింగ్‌కళాశాల, నియోజకవర్గం కేంద్రాల్లో పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేయాలని తీర్మానా చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మమత, రాష్ట్ర సహాయ కార్యదర్శులు కిరణ్, బి.వీరభద్రం, రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రణయ్, భరత్, వినయ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

‘గృహజ్యోతి’కి కోడ్ బ్రేక్

- స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యం
- ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాల్లో ఆంక్షలు
- వినియోగదారులకు నిలిచిపోయిన ‘జీరో’ పథకం
- యథావిధిగా కరెంటు బిల్లులు

ఆమనగల్లు: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో ఉన్న కల్వకుర్తి అసెంబ్లీ నియోజక వర్గంలో గృహజ్యోతి పథకానికి ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారింది. ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల కరెంటు ఉచితంగా అందించేందుకు ఈ పథకాన్ని గత నెలలో ప్రారంభించినప్పటికీ ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాల ప్రజలకు అమలు కావడం లేదు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో జీరో కరెంటు బిల్లు పథకం నిలిచిపోగా త్వరలో లోక్‌సభ ఎన్నికల కోడ్ రానున్న నేపథ్యంలో పథకం కోసం మరో రెండు నెలలు ఆగాల్సిందే. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో గత నెల 26 నుంచి ఎన్నికల కోడ్ రావడంతో ఇక్కడి ప్రజలకు గృహజ్యోతి పథకం అమలు కావడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఫిబ్రవరి 27న గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు గృహ అవసరాలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పథకాన్ని ప్రారంభించింది. గత నెల 26న మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ షెడ్యూల్ జారీ అయ్యింది. గతంలో ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో ఉండి ప్రస్తుతం రంగారెడ్డి జిల్లాలో ఉన్న ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాల్లోని పలు గ్రామాలు, పట్టణాల్లో విద్యుత్ శాఖ అధికారులు లబ్ధిదారులకు జీరో బిల్లులు జారీ చేసి అట్టహాసంగా ప్రచారం చేసుకున్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున జీరో బిల్లు జారీ చేయరాదని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో ప్రక్రియను నిలిపివేశారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని జీరో బిల్లుల స్థానే మళ్లీ కరెంట్ బిల్లులు జారీ చేస్తుండడంతో కరెంట్ బిల్లుల నుంచి ఉపశమనం లభిస్తుందని ఆశపడిన లబ్ధిదారుల ఆశలు ఒక్కరోజు మురిపెంగానే మిగిలిపోయాయి. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉండటం.. రేపో మాపో లోక్‌సభ ఎన్నికల కోడ్ రానుండడంతో ఉమ్మడి మహబూబ్‌నగర్–రంగారెడ్డి జిల్లాలో జూన్ వరకు గృహజ్యోతి పథకం అందే అవకాశం లేదని తెలుస్తోంది. ప్రస్తుతం విద్యుత్ శాఖ అధికారులు జీరో బిల్లుల స్థానంలో సాధారణ బిల్లుల జారీ ప్రక్రియను చేపట్టారు. ఇప్పటికే ఒకటి, రెండు రోజులు జీరో బిల్లులు ఇచ్చిన వారికి కూడా సాధారణ బిల్లులు చెల్లించాలని మీటర్ రీడర్లు సమాచారం అందిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గృహజ్యోతి పథకం అమలులోకి వచ్చినప్పటికీ ఉమ్మడి పాలమూరు– రంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్సీ, ఆ తర్వాత లోక్‌సభ ఎన్నికల కోడ్ మే చివరి వరకు ఉండనుండటంతో జూన్ వరకు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.



కరెంట్ బిల్లులు తీస్తున్న మీటర్ రీడర్

పథకం అమలు చేయాలి



రాష్ట్ర వ్యాప్తంగా పథకం అమలు చేస్తూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొన్ని మండలాల్లో పథకం నిలిపివేయడం సరైంది కాదు. నాలుగు మండలాల్లో గృహజ్యోతి పథకం అమలు చేసి జీరో బిల్లులు అందించాలి.

– సరస్వతి, ఆదర్శనగర్, ఆమనగల్లు

వీగిన అవిశ్వాసం

ప్రత్యేక సమావేశానికి కౌన్సిలర్ల డుమ్మా



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ అనంతరెడ్డి

తుర్కయంజాల్: ముందుగా ఊహించిన విధంగానే మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి హరితపై ప్రవేశ పెట్టిన అవిశ్వాసం వీగిపోయింది. మంగళవారం మున్సిపల్ పరిధి రాగన్నగూడలోని వార్డు కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఉదయం 11గంటలకు అధికారులు సమావేశం ప్రారంభించగా 11.30 గంటల వరకు ఒక్క కౌన్సిలర్ కూడా సమావేశానికి హాజరవ్వలేదు. అరగంట విరామం అనతరం 12గంటల నుంచి 12.30గంటల వరకు అవకాశం ఇచ్చినా హాజరవ్వలేదు. ఈ సందర్భంగా ఆర్డీఓ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఫిబ్రవరి 2న 18 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసి అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నట్లు జిల్లా కలెక్టర్‌కు నోటీసును అందజేశారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ మంగళవారం అవిశ్వాస తీర్మానానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు కౌన్సిలర్లకు నోటీసులు అందజేశారు. జీఓఎంఎస్ నెంబర్ 835 ప్రకారం సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ సమయానికి ఒక్కరు కూడా హాజరు కాలేదు. దీంతో నో కాన్ఫిడెన్స్ మోషన్ వీగిపోయిందని ఆర్డీఓ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక సమావేశం ఉన్నందున ఆదిబట్ల పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

టూర్ నుంచి తిరిగి వచ్చిన కౌన్సిలర్లు

కౌన్సిలర్లు స్థానికంగా ఉంటే అవిశ్వాస తీర్మాణానికి హాజరు అయ్యే అవకాశాలు ఉంటాయని భావించిన వైస్ చైర్‌పర్సన్, మరో 12 మంది కౌన్సిలర్లను తీసుకుని సోమవారం శ్రీశైలం టూర్‌కు తీసుకువెళ్లారు. మంగళవారం మధ్యాహ్నం ప్రత్యేక సమావేశం ముగియగానే తిరిగి తుర్కయంజాల్‌కు బయలు దేరారు.

పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

బండ్లగూడ: ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా కళాశాలల నిర్వాహకులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయన కార్పొరేషన్ పరిధిలోని విశ్వభారతి జూనియర్, మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT AT: L.B. NAGAR
GW. O.P.No. 16 OF 2024

Between:
Kore Nagesh ...Petitioner
AND
All Concerned ...Respondent
To
All Concerned

NOTICE

Please take Notice that, Kore Nagesh has filed the above GW. OP. 16of 2024 on the file of the Hon'ble Principal District Judge, Ranga Reddy District at L.B. Nagar to appoint him as Guardian of Kore Harshith and Kore Charan Tej and permission to sell the plot. No.223, admeasuring 133.33 Sq.yds or equivalent to 111.46 Sq.mtrs in Sy.Nos. 400 A.B, 415 A1, B1 and 416, situated at Taramathipet Village, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District. Bounded as North: Plot No. 222, South: Plot No. 224, East: Plot No. 237 and West: "25-0" wide road. And the Hon'ble Court was pleased to order Notice. As such if anybody any objections please attend the Hon'ble Court with relevant documents on 20-03-2024 at 10.30 A.M. Otherwise the matter will be decided on merits. Hence the Notice.

[By Order of the Court]

Sd/- B. RAGHAVENDRA, Advocate
H.No.1-1/10/6/3, Brundavan Township, Old P.S. Road, Shamshabad, Ranga Reddy District. Ph: 9948886002

ఆక్రమణదారులపై కఠిన చర్యలు

తహసీల్దార్ రవీందర్‌దత్



అక్రమ నిర్మాణాల కూల్చివేతలు

అబ్దుల్లాపూర్‌మెట్: మండల పరిధిలోని జాఫర్‌గూడ పంచాయతీ పరిధిలో గల సర్వేనెంబర్ 319లోని భూదాన్ భూమిలో ఇటీవల అక్రమ నిర్మాణాలను చేపట్టారు. సమాచారం అందుకున్న తహసీల్దార్ రవీందర్‌దత్ మంగళవారం తన సిబ్బందితో కలిసి వాటిని కూల్చివేయించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ, భూదాన్ భూముల్లో, ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లలో అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేస్తామని, ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పైలెట్ ప్రాజెక్టుకు తాళం!

- నిర్వహణ లోపంతో మూతబడిన రైతు కూరగాయల ఉత్పత్తి కేంద్రం
- ఇబ్బంది పడుతున్న మహిళా రైతులు
- ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి



మూతపడిన ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ కేంద్రం



కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న కూరగాయలు తరలించే బాక్స్‌లు

యాచారం: డ్వాక్రా సంఘాల్లోని మహిళా రైతుల ఆర్థిక ప్రగతే లక్ష్యంగా ప్రారంభించిన రైతు కూరగాయల (యాచారం ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్) ఉత్పత్తి కేంద్రం మూతపడింది. అధికారుల పర్యవేక్షణ లోపం, సరైన నిర్వహణ లేక ఈ కేంద్రానికి కూరగాయలు తీసుకువచ్చేందుకు మహిళా రైతులు ఆసక్తి చూపడం లేదు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన కొత్తలో డ్వాక్రా సంఘాల్లోని మహిళలు పండించిన కూరగాయలకు సరైన ధర కల్పించేందుకు ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. నగరంలోని మార్కెట్లకు కూరగాయల తరలించి ప్రయాణ చార్జీలతో పాటు సమయాన్ని ఆదా చేసుకునేందుకు ఏర్పాటు చేసిన కేంద్రంలో బహిరంగ మార్కెట్‌కన్న ఎక్కువ ధర వచ్చేలా అవకాశం కల్పించారు. 2007లో యాచారం మండల కేంద్రంలో అప్పటి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. పైలట్ ప్రాజెక్టు కింద ఇక్కడ ఏర్పాటు చేసిన ఉత్పత్తి కేంద్రం విజయవంతమైతే రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయలన్నదే అప్పటి సర్కార్ లక్ష్యం. మహిళా రైతులు ప్రయోజనం పొందడానికి ప్రారంభించిన ఈ కేంద్రం ఏడాది నుంచి మూతపడింది. ఈ కేంద్రానికి ఓ మహిళను చైర్మన్‌గా, పది మందిని బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా నియమించారు. వీరికి ప్రత్యేక బ్యాంకు ఖాతా, చెక్ పవర్ కల్పించారు. ప్రస్తుతం కేంద్రం నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో చైర్మన్, డైరెక్టర్లకు సైతం పనిలేకుండా పోయింది.

నేరుగా ఖాతాల్లోకి డబ్బులు

ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే రైతు కూరగాయల ఉత్పత్తి కేంద్రం మూత పడింది. ఈ కేంద్రం ప్రారంభించిన కొత్తలో మండల పరిధిలోని మొండిగౌరెల్లి, చౌదర్‌పల్లి, చింతపట్ల, యాచారం, గునుగల్, గడ్డమల్లయ్యగూడ, మల్కీజ్‌గూడ, నందివనపర్తి, మొగుళ్లవంపు, గాండ్లగూడెం, తక్కళ్లపల్లి తదితర గ్రామాల నుంచి నిత్యం వందలాది టన్నుల వివిధ రకాల కూరగాయలు వచ్చేవి. కేంద్రానికి వచ్చిన కూరగాయలను తూకమేసి ముందే ధర నిర్ణయించి రైతులకు బిల్లులు ఇచ్చేవారు. సేకరించిన కూరగాయలను బోయిన్‌పల్లి మార్కెట్‌కు ప్రత్యేక వాహనాల్లో తరలించేవారు. బిల్లుల ఆధారంగా నేరుగా మహిళా రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బుల జమ చేసేవారు. ఇలా ప్రతీ వారం వందలాది మంది మహిళా రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.లక్షలాది డబ్బులు జమయ్యేవి. లోకల్ మార్కెట్ కంటే అధిక ధర కల్పించడంతో మహిళా రైతులు సైతం ఈ కేంద్రానికి కూరగాయలు తీసుకరావడానికి ఆసక్తి చూపేవారు. ఎండల తీవ్రత, భూగర్భజలాలు తగ్గుముఖం పట్టడంతో ఆయా గ్రామాల్లోని రైతులు పలు కూరగాయల పంటల సాగుకు మొగ్గుచూపుతున్నారు. మహిళా రైతుల్లో చైతన్యం కల్పించి కూరగాయలు తెచ్చేలా చూడాలి.

దండిగా నిధులు

వ్యవసాయంపై ఆధారపడి జీవనోపాధి పొందే మహిళా రైతులకు ఈ ఏడాది సెర్ప్ నుంచి దండిగా నిధులు మంజూరు చేశారు. 2023–24 ఏడాదికి గాను సెర్ప్ కింద రూ.42 కోట్ల రుణాలు ఇప్పించాలనే టార్గెట్ ఉండగా.. అందులో డ్వాక్రా సంఘాల్లో పనిచేస్తున్న వ్యవసాయ కుటుంబాలకు చెందిన మహిళలకు దాదాపు రూ.15 కోట్లకు పైగా రుణాలు ఇచ్చారు. సెర్ప్ ద్వారా వివిధ బ్యాంకుల్లో రుణాలు పొందిన మహిళలు తీసుకున్న డబ్బులు వ్యవసాయంలో పెట్టుబడులు పెట్టి ఆర్థిక ప్రగతి సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. మొండిగౌరెల్లి, గడ్డమల్లయ్యగూడ, చింతుల్ల, గునుగల్, మల్కీజ్‌గూడ, చౌదర్‌పల్లి, తాడిపర్తి, నస్దిక్‌సింగారం తదితర గ్రామాల్లోని మహిళలు పొందిన రుణాల ద్వారా ప్రస్తుతం కూరగాయలను పండిస్తున్నారు. మండల కేంద్రంలో సరైన మార్కెట్ వసతి లేక నగరంలోని సరూర్‌నగర్, మాదన్నపేట తదితర మార్కెట్లకు తరలించి విక్రయించుకుంటున్నారు.

మంచి ధర వచ్చేది



యాచారం మండల కేంద్రంలో రైతు కూరగాయల ఉత్పత్తి కేంద్రంలో కూరగాయలు విక్రయించేవారం. బయట మార్కెట్ కంటే ఎక్కువ ధర చెల్లించే వారు. డబ్బులు రెండు, మూడు రోజులకోమారు బ్యాంకు ఖాతాలో జమ చేసే వారు. ఎమైందో ఏమో ఒక్కసారిగా బంద్ చేశారు. స్థానికంగానే మార్కెట్ సౌకర్యం ఉంటే ప్రయాణ ఇబ్బందులు తప్పేవి. – కాశమల్ల రాములు, రైతు చౌదర్‌పల్లి

ఆదాయమంతా ప్రయాణానికే ఖర్చు



వ్యవసాయ పొలాల్లో టమాట, వంకాయ, చిక్కుడు తదితర కూరగాయలు పండిస్తాం. వ్యవసాయమే కుటుంబ జీవనోపాధి. స్థానికంగా సరైన మార్కెట్ సౌకర్యం లేక కూరగాయలను నగరంలోని మాదన్నపేట, సరూర్‌నగర్ మార్కెట్లల్లో విక్రయిస్తాం. వచ్చే ఆదాయమంతా ప్రయాణ ఖర్చులకే సరిపోతున్నాయి. – అచ్చెన సునీత, రైతు, గడ్డమల్లయ్యగూడ

పది రోజుల్లో ప్రారంభిస్తాం



రైతు కూరగాయల ఉత్పత్తి కేంద్రాన్ని పది రోజుల్లో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే మహిళా రైతులను కలిసి వివరించాం. ప్రయాణ ఖర్చులను తగ్గించేందుకు డీఆర్‌డీఓ నుంచి ప్రత్యేకంగా ఓ ఆటోను తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నాం. కలెక్టర్ సైతం సానుకూలంగా ఉన్నారు. కూరగాయలకు మంచి ధర వచ్చేలా చూస్తాం. – సుదర్శన్‌రెడ్డి, సెర్ప్ ఏపీఎం, యాచారం

బైక్ అదుపుతప్పి ఇద్దరికి గాయాలు

కడ్తాల్: ద్విచక్రవాహనం అదుపుతప్పి ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన షాద్‌నగర్–కడ్తాల్ ప్రధాన రహదారిపై మక్తమాదారం గ్రామ సమీపంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం.. మండల పరిధిలోని న్యామతాపూర్ గ్రామానికి చెందిన మహేశ్, చెంచు మహేశ్‌లు కూలీ పనులకు కర్కల్ పహడ్ గ్రామానికి వెళ్లారు. తిరిగి సాయంత్రం స్వగ్రామానికి వస్తుండగా మార్గ మధ్యలో మక్తమాదారం సమీపంలో బైక్‌పై పెట్టుకున్న గడ్డపార జారి బైక్ టైర్‌కు తగిలింది. దీంతో బైక్ అదుపుతప్పి ఇద్దరూ కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆమనగల్లు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

21న బల నిరూపణ

ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్

బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ అవిశ్వాస తీర్మానానికి ఈ నెల 21వ తేదీన సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో కార్పొరేషన్ కమిషనర్, సిబ్బంది మంగళవారం కార్పొరేటర్లు నోటీసులిచ్చారు. జనవరి 12న కార్పొరేషన్ పరిధిలోని 16 మంది కార్పొరేటర్లు మేయర్ మహేందర్‌గౌడ్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతూ కలెక్టర్‌కు లేఖ అందించారు. అప్పటి నుంచి బల నిరూపణ సమావేశం కోసం వారు ఎదురుచూస్తున్నారు. కలెక్టర్, కార్పొరేషన్ అధికారులు కార్పొరేటర్ల సంతకాల సేకరణ తదితర వాటిని పరిశీలించి బల నిరూపణకు ఏర్పాట్లు చేశారు. ఫిబ్రవరి 16న బల నిరూపణ సమావేశాన్ని నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్న సమయంలో ఒక రోజు ముందుగా మేయర్ మహేందర్‌గౌడ్ కోర్టుకు వెళ్లి స్టే తీసుకువచ్చారు. దీంతో అర్థాంతరంగా అధికారులు నిలిపి వేశారు. నెల రోజుల్లో పూర్తి చేయాల్సిన అవిశ్వాస తీర్మానం నాలుగు రోజులు ఎక్కువగా ఉందని ఎలా నిర్వహిస్తారని దీనిని వెంటనే నిలిపేసి మరోసారి పరిశీలించి నెల రోజుల్లో తీర్మానం చేయాలని కోర్టు ఆదేశించింది. దీంతో కార్పొరేషన్ అధికారులు మరోసారి 16 మంది సభ్యుల సంతకం చేసిన ప్రతిపాది అవిశ్వాస తీర్మానం కాపీ, తదితర వివరాలను సమీకరించి పరిశీలించారు. కార్పొరేటర్ల సంతకాలను వ్యక్తిగతంగా ధృవీకరించి సరైనవిగా గుర్తించారు. తెలంగాణ మున్సిపాలిటీల చట్టం 2019లోని సెక్షన్ 37 ప్రకారం మేయర్ మహేందర్‌గౌడ్‌పై అవిశ్వాస తీర్మానం చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో మార్చి 21న ఉదయం 11 గంటలకు కార్పొరేషన్ కార్యాలయంలో 16 మంది సభ్యులతో కూడిన కార్పొరేటర్లు అంతా సమావేశంలో పాల్గొని బల నిరూపణ చేపట్టాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కార్పొరేటర్లకు నోటీసులు జారీ చేశారు.

డిజిటల్ లావాదేవీల్లో అప్రమత్తత అవసరం

ఆర్‌బీఐ హైదరాబాద్ చీఫ్ జనరల్ మేనేజర్ అనుజ్ రంజన్



మాట్లాడుతున్న అనుజ్ రంజన్

ఇబ్రహీంపట్నం రూరల్: డిజిటల్ లావాదేవీల విషయంలో వినియోగదారులు జాగ్రత్తలు పాటించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చీఫ్ జనరల్ మేనేజర్ అనుజ్ రంజన్ సూచించారు. మంగళవారం ఆయన ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ విద్యాసంస్థలో నిర్వహించిన జాతీయ స్థాయి అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో డిజిటల్ ట్రాన్సాక్షన్స్, సైబర్ ఫ్రాడ్స్, ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా అనుజ్ రంజన్ మాట్లాడుతూ.. కంప్యూటర్ సాధనంగా లేదా నేరాలకు పాల్పడే మార్గం ఉపయోగించే నేర పూరిత చర్యలు అన్ని సైబర్ నేరాల పరిధిలోకి వస్తాయన్నారు. కంప్యూటర్, నెట్‌వర్క్, నెట్‌వర్క్ డివైజ్‌లు లక్ష్యంగా చేసే దాడి లేదా నేరపూరిత చర్యలకు దూరంగా ఉండలన్నారు. అక్రమంగా డబ్బు సంపాదించాలనుకునే సైబర్ నేరగాళ్లు, హ్యాకర్లు ఇలాంటి నేరాలకు పాల్పడుతారన్నారు. వ్యక్తులు లేదా సంస్థలు ఒక ఉమ్మడి ప్రణాళిక ప్రకారం మోసాలు చేయాలనుకుంటారని వివరించారు. క్రెడిట్, డెబిట్ కార్డుల పేరు, పాస్‌వర్డ్ లాంటి సున్నితమైన సమాచారాన్ని దొంగిలిస్తారని చెప్పారు. 1930 నంబర్‌కు ఫోన్ చేసి తక్షణ సాయం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల వైస్ చైర్మన్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ, మేనేజింగ్ డైరెక్టర్ హెచ్‌ఎస్ సైనీ, కళాశాల డైరెక్టర్ వెంకటరావు, ప్రిన్స్‌పాల్ డాక్టర్ శ్రీనాథరెడ్డి, జాయింట్ డైరెక్టర్ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజయవంతం

డిప్యూటీ డీఎంహెచ్‌ఓ దామోదర్



రుద్రారం అంగన్‌వాడీ కేంద్రంలో డాక్టర్ దామోదర్

షాబాద్: ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసినట్టు జిల్లా ఉప వైద్యాధికారి దామోదర్ వెల్లడించారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని రుద్రారం అంగన్‌వాడీ కేంద్రం, షాబాద్ బస్టాండ్‌లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం షాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీచేసి, పల్స్ పోలియో శాతం మరియు ఆన్‌లైన్ నివేదికను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేశామన్నారు. 4, 5 తేదీల్లో పల్స్ పోలియో బృందాలు ఇంటింటికి తిరిగి చుక్కలు వేసినట్లు వివరించారు. 102 శాతం ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శ్రీనివాస్, బలరాం, సబ్‌యూనిట్ అధికారి డాక్టర్ వరలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ సువర్ణ, నసీరుద్దీన్, హెల్త్ ఆఫీసర్ శంకర్, ఫార్మాసిస్ట్ గోపాల్‌రెడ్డి తదితరులున్నారు.

లావణి భూములను లాక్కున్నారు

తహసీల్దార్‌కు నాగిరెడ్డిపల్లి రైతుల ఫిర్యాదు



తహసీల్దార్ విజయలక్ష్మికి ఫిర్యాదు చేస్తున్న నాగిరెడ్డిపల్లి దళిత రైతులు

మహేశ్వరం: రెవెన్యూ రికార్డులు తారుమారు చేసి లావణి భూమిని లాక్కుని తమను బెదిరిస్తున్నారంటూ నాగిరెడ్డిపల్లి దళిత రైతులు తహసీల్దార్ విజయలక్ష్మికి ఫిర్యాదు చేశారు. మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామం సర్వే నంబర్ 180లో 26 ఎకరాల లావణి భూమిని గ్రామానికి చెందిన 40 మంది దళితులు ఏళ్ల నుంచి సాగు చేసుకుంటున్నారు. ఈ భూమిపై కన్నేసిన రియల్ వ్యాపారులు నాగారం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 194లో ఈ భూమి ఉందని మీ రికార్డులు తప్పంటూ తమను బెదిరించి భూమిని కబ్జా చేశారని ఆరోపించారు. రాజకీయ అండదండలతో రికార్డులు తారు మారు చేసి తమ భూమిని సాగు చేసుకోనివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాగిరెడ్డిపల్లి సర్వే నంబర్ 180, నాగారం రెవెన్యూ సర్వే నంబర్ 194 రెవెన్యూ రికార్డులతో పాటుగా భూమిని పరిశీలించి తమకు న్యాయం చేయాలని తహసీల్దార్‌ను కోరారు. ఇందుకు స్పందించిన విజయలక్ష్మి ఈ విషయంపై విచారణ చేపట్టి రెవెన్యూ రికార్డులు పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. ఫిర్యాదు చేసిన రైతుల్లో మాజీ సర్పంచ్ మనోహర్, కొండూరి సామయ్య, కొండూరు ఎల్లయ్య తదితరులున్నారు.

సీబీఐటీ ఒప్పందం

మణికొండ: విద్యార్థులకు ఉచితంగా పరిశ్రమ ధృవపత్రాల ప్రయోజనాల గురించి వివరించే మొంగోడీబీ సంస్థతో గండిపేటలోని చైతన్య భారతీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ) కళాశాల ఒప్పందం చేసుకుంది. మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంఓయూలపై ప్రిన్సిపాల్ సీవీ నరసింహులు, మొంగోడిబి అకడమిక్ రిలేషన్స్ మేనేజర్ బసవ దర్శన్ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులు చదువుతో పాటు పరిశ్రమల పనితీరు, వారు జారీ చేసే ధృవపత్రాలతో ప్రయోజనాలను తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఇలాంటి కోర్సులలో నమోదు చేసుకున్న అధ్యాపకులు, విద్యార్థులకు ధృవీకరణ పరీక్షకు అయ్యే ఖర్చును మొంగోడిబి సంస్థ చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో సీడీసీ సలహాదారు డాక్టర్ ఎస్ఎల్ఎస్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ అకడమిక్స్ డాక్టర్ ఎం. సుశాంత్, ఐటీ విభాగాధిపతి ఎ.రజినీకాంత్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.శిరీష పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి



మీర్‌పేట: చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ సుధాకర్ తెలిపిన ప్రకారం. ఈ నెల 3న బాలాపూర్ చౌరస్తాలోని ఫుట్‌పాత్‌పై ఓ గుర్తు తెలియని వ్యక్తి (60) అపస్మారక స్థితిలో పడివున్నట్లు స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు పోలీసులు అతన్ని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న ఆయన మంగళవారం మృతి చెందాడని.. బంధువులు, తెలిసిన వారు ఎవరైనా ఉంటే మీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ కోరారు.

కారు ఢీకొని మహిళ మృతి



పార్వతి మృతదేహం

పహాడీషరీఫ్: నడుచుకుంటూ వెళ్తున్న మహిళను వేగంగా దూసుకొచ్చిన కారు ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన బి.పార్వతి(54) ఆర్జీఐలో స్వీపర్‌గా పని చేస్తుంది. రోజు మాదిరిగానే మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో స్థానిక ఎయిర్‌పోర్ట్ హోటల్ మార్గంలో నడుచుకుంటూ డ్యూటీకి వెళ్తోంది. ఈ సమయంలో అటుగా వేగంగా దూసుకు వచ్చిన కారు పార్వతిని ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కారు సీజ్ చేశారు. మృతురాలి కోడలు విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్మీ జవాన్‌ను ఢీకొట్టిన డ్రైవర్ అరెస్టు

మణికొండ: నార్సింగి ఔటర్‌రింగ్ రోడ్డుపై సోమవారం ఆర్మీ జవాన్ కునాల్‌ను ఢీకొట్టిన రెడీ మిక్స్ వాహనం డ్రైవర్, క్లీనర్‌ను మంగళవారం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన ప్రకారం.. ఓఆర్ఆర్‌పై వేగంగా వెళ్తున్న వాహనం జవాన్ ఢీకొట్టి వెళ్లిపోయాడు. సీసీ కెమెరాల ఆధారంగా డ్రైవర్ రుక్సద్ అన్సారీ, మహ్మద్ ఆలం అన్సారీని గుర్తించి రిమాండ్‌కు తరలించామన్నారు.

గుర్తు తెలియని యువకుడి హత్య

అత్తాపూర్: గుర్తు తెలియని యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన మంగళవారం రాత్రి అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎంఎం పహాడి ప్రాంతంలో కత్తిపోట్లకు గురైన సుమారు 22 ఏళ్ల యువకుడి మృతదేహం పడి ఉండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వారు ఘటనా స్థలానికి చేరుకున్నారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం సహాయంతో నిందితులను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

FLAT FOR SALE
■ Marredpally New 2 Bedroom Deluxe Flats, 1160Sft, 24hrs water, Lift, Transformer, Bank Approved Ready to occupy Rate: 72Lacs Contact:9000221180. [H-787803]

PLOT FOR SALE
■ షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీసైట్ విజిట్ కొరకు సంప్ర: 9849685027. [H-799912]
■ హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కొడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. 9030591797. [H-787939]
■ Nest Infra Developers, ఔషాపూర్ & బీబీ నగర్‌లలో With RERA HMDA ప్లాట్లు అమ్మకానికి కలవు, బ్యాంక్ లోన్ కలదు, సంప్ర: 9553161615. [H-801676]
■ VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 6 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, నున్న నూజివీడు రోడ్డులో కంచికచర్ల దగ్గర ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 16,500/- సంప్ర ✆ 93906 65999 [B-228]

Services

BUSINESS SERVICE
■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739. [H-799709]

BUSINESS OFFER
■ మీ బంగారం తాకట్టులో ఉందా. వడ్డీ చెల్లించలేకపోతున్నారా. ఎటువంటి ఫైనాన్స్‌లో ఉన్నా బంగారాన్ని విడిపించి ఈరోజు మార్కెట్ ధరకే కొనబడును. ఫోన్: 9550606222. [H-787736]

PERSONAL CARE

CHANGE OF NAME
■ I, P. Anjaneyulu S/o. Late P. Rama Naidu R/o. H. No: 1-26, Peddadudyala Village, Kadapa Dist. Andhra Pradesh, my Office Records wrong mentioned my Name as: P. Rama Anjaneyulu Naidu But my Correct name is : P. ANJANEYULU [HA-770]
■ I, Bejjaram Ramakrishna S/o Bejjaram Chandra kumar, R/o 8-7-55/B/2, Hastinapuram Central, Hyd-79, have changed my daughter's name from Sainathuni Ananya to Bejjaram Ananya Sainathuni, vide affidavit dated 2 March 2024, sworn before notary P.Vedantam Reg 8815 [WB-52723]

LOST
■ I, C. SOPHIA REDDY, D/o. Late C.C.REDDY regrettably declare that: During the renovation of my residence, rightful ownership Original Sale Deed 1714/1993, Rectification Deed 1111/2007 pertaining to Flat No. 409, Lumbini Enclave, Punjagutta, Hyderabad have been misplaced and permanently lost. If found Kindly contact C. Sophia Reddy - 9848054763. Will be rewarded well. [HA-1321]
■ I, Nimmala Chandrakala W/o Late N. Muthaiah Goud My Document No: 3801 / 1992 of SRO Sangareddy, Lost on the 25.2.2024 while I was Travelling Swarnagiri Colony to Subhash Nagar, Sanath Nagar Surrounding. Anyone found pls Call: 9989871671. [HA-31653]
■ I, Thirukovaluri Lalitha W/o Late T. Satyanarayana My Document No: 70/1989 of SRO Sangareddy, Lost on the 22.2.2024 while I am taking Xerox at Sha xerox & Money Transfer, Main Road, Shadnagar Surrounding. Anyone found pls Call: 9441211377. [HA-31654]

OLD AGE HOME
■ నారీ వృద్ధుల కోసం మరియు భార్యాభర్తల కోసం 24 గం. A/C & N/C గదులు అటాచ్డ్ బాత్‌రూమ్ ఫర్నీచర్‌తో మేడిపల్లి హైవే ఉప్పల్ & Ecil. 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 9515474083 / 9700006699. [H-788146]

TOURS & TRAVELS
■ SVS టూర్స్ & ట్రావెల్స్ వైష్ణోదేవి, నేపాల్, నర్మదా పుష్కర్, చార్‌ధామ్, అమర్‌నాథ్, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్ యాత్రలకొరకు సంప్ర: 9030123243 / 7386579123. [H-799761]

Wanted
■ వంట, ఇంటి పనికి, పిల్లలను, వృద్ధులను, పేషెంట్స్‌ని చూసుకోవడానికి, కేర్‌టేకర్స్, ఆయాలను మీ ఇంటి వద్దకు పంపబడును 20-40 సం. ఫ్రీ/ఫ వర్కర్స్ కావలెను. ఫోన్ : 6309807798, 9121099519 [H-799711]
■ Biryani & Fast Food లో అనుభవం కలిగిన మాస్టర్ + అసిస్టెంట్ కావలెను. Location: Kondapur, HYD. ఫోన్: 7842291059. [H-801491]
■ హరేకృష్ణ హోం కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18k ఫోన్: 9640258899 / 9640468899. [H-799851]
■ J గ్రూప్ (రియల్ ఎస్టేట్) నందు పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను Q: SSC, Inter. Sal+ Incentives+ కమిషన్. Ph: 9848899928 [HA-96788]
■ అ॥సె॥సూపర్‌వైజర్స్ కా॥. Sal: 15-20K, 8Hrs, ESI, PF+ ఫుడ్ ఫ్రీ+గ్రాడ్యువిటీ, కార్ డ్రైవింగ్ తెలిస్తే సెక్యూరిటీకి అదనపు శాలరీ. Ph: 9492883231. Nr. IDA, బొల్లారం, బాచుపల్లి. [HA-13609]
■ సైన్ బోర్డ్ కంపెనీలో పనిచేయుటకు హెల్పర్స్, అనుభవం గల టాటా ఏస్ డ్రైవర్ కావలెను. బెస్ట్ ఐడియాస్, అలీకేఫ్ చౌరస్తా, అంబర్ పేట్. ఫోన్: 9963999123, 040-29887188. [H-801548]

FACULTY TEACHERS
■ Wanted B.Ed Qualified Teachers. English, Comp & Sanskrit CBSE Jiva Gurukulam School, Kukatpally. Send Resumes to Wt's Up / Call: 9059340496 [HA-31622]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు — జోన్ సెంటర్స్
సాక్షి క్లాసిఫైడ్స్ 3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9912225453
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-3-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ -34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453